


పాత్రలు:

వెంకటేశ్వరరావు —
ఇంటి యజమాని
పద్మావతి —
వెంకటేశ్వరరావు భార్య
మంగకుమారి — పనిమనిషి

[మధ్య తరగతిలో పై క్లాసుకు సంబంధించిన గృహస్థుని ఇంటిలోని హాలు. మధ్యలో టేబుల్; పైన రేడియో, ఫ్లవర్ వాజ్; గోడలకు కేలండర్లు, ఒక వైపున వాల్చిన మంచం, మరొక వైపున సోఫా, ఒకటి రెండు కుర్చీలు ... హాలు అని తెలియజేయడానికి తగిన మరికొన్ని అలంకరణలు ... తెర తొలగుతూ ఉన్న సమయంలో సోఫాపైన కూర్చుని రావు పేపరు చదువుకుంటూ ఉంటాడు. ఇంతలో లోపల ఎక్కడో గడియారం ఎనిమిది గంటలు కొడుతుంది .. అతను ఉలిక్కిపడి భార్యను కేకేస్తాడు.]

రావు: పద్మా! ఏం చేస్తున్నావ్! రావాలి! త్వరగా రావాలి! పద్మా!

పద్మ: ( కోపంగా ప్రవేశిస్తూ ) అబ్బబ్బ! ఎందుకంత అలా అరుస్తున్నారు? సామానులు తోముతున్నాను? తోముతున్న పాత్రను సగంలో వదిలేసి ఎలా రాగలను? మీతో వచ్చిన గొడవే ఇది. పిలిచిన మరుక్షణంలో మీ ముందు ప్రత్యక్షం కావాలంటారు. లేదా ఇలా బిగ్గరగా కేకలేస్తారు. ఇంట్లో పనులే చేసుకోవాలా, లేక మీ ముందు కూర్చుని కబుర్లే చెప్పాలా?

రావు : మై డియర్ పద్మా! నీ దండకం కాస్త ఆపు. ఇంట్లో నువ్వెంత కష్టపడుతున్నావో నాకూ తెలుసు. అందుకే నీ కో గుడ్ న్యూస్! చెప్పడానికే పిలిచాను.

పద్మ : గుడ్ న్యూసా? ఏమిటది?

రావు : ఏమిటంత చప్పగా అడుగుతున్నావ్? నేను చెప్పబోయే న్యూస్‌వింటే ఎగిరిగంతేస్తావ్— తెలుసా?

పద్మ : అబ్బ! ఊరికే ఊరించకుండా అసలు సంగతి చెప్పండి.

రావు: అయితే చెప్పేస్తున్నాను. ఈ రోజు ఎనిమిదిన్నర గంటలకంతా వచ్చేస్తోంది.

పద్మ : (ఆశగా) ఎవరండీ? మీ అమ్మగారా?

రావు : అబ్బబ్బ! ఎప్పుడూ పుట్టింటి గొడవేనా? వస్తున్నది మీ అమ్మగారూ కాదు, మా అమ్మగారూ కాదు: పనిమనిషి.

పద్మ : ( ఎగిరిగంతేసి ) అబ్బ! ఎంత మంచి మాట చెప్పారండీ! అవునూ, ఎవరా పనిమనిషి? మీ రెలా కనిపెట్టారు? ముందీ సంగతి చెప్పండి — ఆ పనిమనిషి వయస్సెంత? పెళ్ళయిందా? లేదా? పేరేమిటి? ఇప్పుడు ఎవరింట్లో పనిచేస్తోంది? సామాన్లు మాత్రమే కడిగి పెడుతుందా? లేక నీళ్ళు గూడా తోడి పెడుతుందా?

రావు : ఆగు పద్మా, ఆగు ... అబ్బబ్బ! ఇన్ని ప్రశ్నలకు నే నెలా సమాధానం చెప్పగలను? అంత తొందర తొందరగా అడిగితే జవాబులు చెప్పడానికి నేనేం కంప్యూటర్ని గాను. ఒక్కొక్కటే అడుగు. సమాధానం చెబుతాను.

పద్మ : ( రావు విసుగు నేమాత్రమూ పట్టించుకోకుండా ) అలాగే లెండి! ఆవిడ వయస్సెంత ఉంటుంది?

రావు : తెలియదు.

పద్మ : పెళ్ళయిందా, లేదా?

రావు : తెలియదు.

పద్మ : పోనీ, పేరు ...?

రావు : తెలియదు.

పద్మ : (కోపంగా చూస్తూ) మరి మీకేం తెలుసో చెప్పండి.

రావు: అలా అడుగు, చెబుతాను. నువ్వు సి. ఎస్. ఎ అనే మాట విన్నావా?

పద్మ : ( ఆశ్చర్యంగా ) సి. ఎస్. ఎనా! అదేమిటండీ?

రావు : సి—అంటే సిటీ, ఎస్—అంటే సర్వెంట్ మెయిడ్స్, ఎ — అంటే అసోసియేషన్ ... వెరసి సి. ఎస్. ఎ. అంటే సిటీ సర్వెంట్ మెయిడ్స్ అసోసియేషన్ అని అర్థం.

పద్మ : అదేమిటండీ అది?

రావు : అంటే తెలుగులో నగరపు పని మనుషుల సంఘం అని అర్థం. మెయిన్ బజారులో అప్సరా సినిమా హాలుకు పక్కన దాని హెడ్డాఫీసు ఉంది—నువ్వెప్పుడయినా చూశావా?

పద్మ : లేదే!

రావు : చూడ్డమేమిటి? అసలు అలాంటి దొకటి ఉందని గూడా నీకు తెలిసి ఉండదు. ఈ ఊర్లోని పనిమనుషులందరూ అందులోని సభ్యులే! పని మనుషులు కావలసిన వాళ్ళు అక్కడికి వెళ్ళి అప్లికేషను ఫారం ఇచ్చుకోవాలి. ఆ మరునాటి ఉదయానికంతా మన ఇంటి ముందు పనిమనిషి ప్రత్యక్షమవుతుంది.

పద్మ : ఎన్ని గంటలకు?

రావు ముందు నేను చెప్పేదంతా విను. ఆ అప్లికేషను ఫారంలోకి మనకు కావలసిన పని మనిషికి పెళ్ళయి ఉండగూడదని రాశాను.

పద్మ: ( ఉడుకుమోతుతనంతో ) ఎందుకూ? దాని

వెంటబడి తిరగడానికా?

రావు : అదికాదే, పిచ్చిమొహమా! పెండ్లయిన ప్రతి మనిషికి చాలా సమస్యలుంటాయి. ఇంట్లో మొగుడూ పిల్లలూ ఉండే పనిమనిషి మన సమస్యలను కాన్‌సెన్‌ట్రేషన్‌తో ఎలా చేస్తుంది? ఆ బాదరబందీ లన్నీ ఎందుకు చెప్పు? పైగా నేను ఏకపత్నీవ్రతుణ్ణి. నా పైన నమ్మకం ఉందా లేదా?

పద్మ : ఎందుకులేదూ, మీ చెల్లెలి పెళ్ళిలో 'రాధా, రాధా' అంటూ మీ మరదలి వెనక తిరుగుతున్నప్పుడే తెలుసుకున్నాను — మీరు ఏకపత్నీవ్రతులని.

రావు : అబ్బా మళ్ళీ అదే మాటా? ఛీ. కొన్నిసార్లు చెప్పాను, పద్మా! రాధ చిన్నప్పుడు మా ఇంట్లోనే పెరిగింది. ఏదో ఆ చనువుకొద్దీ... అసలు నేనేమీ మాట్లాడకుండా మడి గట్టుకొని కూర్చుంటే తానే మాట్లాడుతుం టుంది, చెప్పు? ...

పద్మ : అవునవును ... మీకు ఈ ప్రపంచమంతా ఏమనుకుంటుందో అనే ఆలోచన ... ఇంట్లో నే నేమనుకున్నా, ఏమైపోయినా అవసరం లేదు.

రావు : ఎందుకు పద్మా ఇంత నిష్ఠూరంగా మాట్లాడతావ్? నీ మీద నాకు ప్రేమ లేదా—చెప్పు? ప్రేమ లేకపోతే నీకు పనిమనిషిని సంపాదించి పెట్టడంకోసం ఇంత కష్టపడతానా?

పద్మ : (అసలు విషయం గుర్తుకు వచ్చినట్టుగా) సరేలెండి! ఆ తరువాత అష్టణమేమిటో చెప్పండి.

రావు : రోజూ ప్రకారంగా ఇంటికి రావాలి. లేటుగా రాకూడదు. వీధి పంపు నుండి నీళ్ళు తెచ్చి పోయాలి. సామాన్లు కడిగి పెట్టాలి ...

పద్మ : ఈ గొంతెమ్మ కోరికలకంతా వాళ్ళు అంగీకరించారా?

రావు : అంగీకరించక చస్తారా ఏమిటి? మనమంటే ఏమనుకున్నావ్?

పద్మ : (భర్తవైపు మెచ్చుకోలుగా చూస్తూ) అవునూ, అసలు సంగతి అడగడం మరచి పోయాను — ఇంతకూ నెలజీతమెంత?


రావు : రోజుకు రెండు గంటలసేపు మాత్రమే పనిచెయ్యాలన్నది వాళ్ళ రూలు ... నెలకు యాభై రూపాయల జీతం.

పద్మ : అన్యాయం! అన్యాయం! నెలకు యాభై రూపాయలా?

రావు : ఎందుకు పద్మా ఆక్రోశిస్తావ్. రోజూ గంటసేపు మాత్రమే పనిచేసి నెలనెలా వేలకు వేల రూపాయలు సంపాదించుకుంటున్న వాళ్ళెంత మంది లేరు! గంటయినా పనిచేయకుండానే జీతాలు తీసుకునేవాళ్ళెంతమంది లేరు! పనిమనుషులు మాత్రం మనుషులు కారా— చెప్పు ...

పద్మ : ఆ మాటా నిజమేనండీ.

(గడియారం 8½ గంట లయినట్టుగా తెలియచేయడంకోసం ఒక గంట కొడుతుంది.)




ఏజంటు: ది గ్రేట్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
లబ్బీపేట విజయవాడ-520010









పద్మ : అదిగో ఎనిమిదిన్నరయింది—మరి పని మనిషి వచ్చే దెన్ని గంటలకు?

రావు : ఎప్పుడోగాదు ఇప్పుడే! అప్లికేషన్‌లో ఎనిమిదిన్నర గంటలకంతా రావలసి ఉంటుందని రాశాను.

పద్మ : మరింకా రాలే దేమిటి?

రావు : వచ్చేస్తుందిపద్మా! బహుశా మార్గమధ్యంలో ఉండి ఉంటుంది. సి. ఎస్. ఎ. వాళ్ళ 'మాటో' ఏమిటో తెలుసా? — ప్రజా సేవే మా కర్తవ్యం — అని. వాళ్ళ కున్న మరో లక్షణ మేమిటో తెలుసా? —పంక్చువాలిటీ. టైమంటే టైమ్. మన గడియారం ఎనిమిదిన్నర గంటలకు ఒక గంటెప్పుడు కొడుతుందో సరిగ్గా అదే సమయంలో పనిమనిషి మన గుమ్మంలో అడుగుపెడుతుంది. పదిన్నర గంటలప్పుడు మరో గంట మ్రోగుతూ ఉండగా పని మనిషి గుమ్మం దాటుతూ ఉంటుంది అంత పంక్చువాలిటీ అన్న మాట! ఏమనుకున్నావ్?

పద్మ : నా బొందనుకున్నాను. మన గడియారం కొట్టినప్పుడే అండీ, బాబూ, పనిమనిషి ఎందుకు రాలే దంటూ నిమ్మళ్నడిగింది.

రావు : నేను మరీ అంత మతిమరుపు ప్రొఫెసర్నేమీ కాదులే పద్మా! నాకూ తెలుసు — టైమయి పోయిందని. చెప్పానుగా — మార్గమధ్యంలో ఉండి ఉంటుందని. పాపం — ఈ రెండు మూడు నిమిషాల ఆలస్యానికి ఎంత బలవత్తరమైన కారణ ముందో ఏమో!

( అవతలినుంచీ, 'మే ఐ కమిన్ సార్' అన్న కంఠం వినబడుతుంది.)

రావు : అగదిగో . . . పనిమనిషే అయి ఉంటుంది చూశావా, ఎంత వినయమో! ఎంత కల్చరో!

పద్మ : మీ పొగడ్తల్ని ఆపి ఆమె గారిని లోపలికి ఆహ్వానించండి.

రావు : ( గొంతు సరిజేసుకొని స్టైల్‌గా పిలవడానికి ప్రయత్నిస్తూ ) ఎస్, కమిన్.

పనిమనిషి : గుడ్‌మార్నింగ్‌సార్! గుడ్ మార్నింగ్ మాడమ్.!

( ఆగంతుకురాలి వయస్సు ఇరవై సంవత్సరాలుంటుంది. ఒక మాటలో చెప్పాలంటే కాలేజీకి వెడుతూ వెడుతూ మార్గమధ్యంలో ఇలా వచ్చినట్టు కనబడుతోంది ఆమె ఆకారం )

పద్మ : ( కంగారుగా ) రండి . రండి ... మీరు?

పనిమనిషి: మిస్టర్ వెంకటేశ్వర్రావ్‌గారిల్లు ఇదే కదండీ ...

పద్మ : అవునండీ ...

రావు : ( హుందాగా చూడ్డానికి ప్రయత్నిస్తూ) మిస్టర్ వెంకటేశ్వర్రావ్‌ని నేనేనండీ!

ప.మ : అంటే కరెక్టు అడ్రసుకే వచ్చానన్నమాట! నేను సర్వెంట్ మైడ్‌ను, సార్!

పద్మ : ( ఆశ్చర్యంతో విస్తుపోయి ) అంటే పని మనిషివా?

( రావుకూడా ఆశ్చర్యపడి చూస్తూ ఉంటాడు. )

ప.మ: ( వేదాంత ధోరణిలో ) అసలు ఈ లోకంలో

పనిమనిషి కాని దెవ్వరు? గుమాస్తా మేనేజరుకు పనిమనిషి. మేనేజరు ఆఫీసరుకి పనిమనిషి, భార్య భర్తకు పనిమనిషి, పిల్లలు తల్లిదండ్రులకు పనిమనుషులు. ఇంకా మాట్లాడితే జంతువులు మానవులకూ, మానవులు దేవతలకూ, పేదవాళ్ళు ధనికులకూ, బలహీనులు బలవంతులకూ — ప్రతి ఒక్కడూ ఎవరో మరొకడికి పనిమనుషులు.

( భార్యా భర్తలిద్దరూ నోళ్ళు వెళ్ళబెట్టి చూస్తూ ఉంటారు. వాళ్ళవైపు తిరిగి చూసి) ఏమంటారు మిస్టర్ రావ్! నేను చెప్పేమాట తప్పంటారా?

పద్మ : ( కోపంగాచూస్తూ )మహాతల్లీ! నిన్నిక్కడికి రప్పించింది మాకు గీతోపదేశం చేయడానికి గాదు. ముందీ సంగతి చెప్పు ... నీ పేరేమిటి?

ప.ము: ( అంతే కోపంతో )మిస్టర్ రావ్ — మీరు మీ శ్రీమతికి మా కండీషన్స్ చెప్పలేదూ?

రావు : ఎందుకు చెప్పలేదూ? ఒకటికి రెండుసార్లు చెప్పాను. నీ కెందుకొచ్చిందా అనుమానం?

ప.ము: అదిగో—మళ్ళీ అదేమాట! మీరు కూడా మా కండీషన్స్ చదవలేదని మీ మాటలే చెబుతున్నాయి.

పద్మ : ( విసుగ్గా ) ఏమిటండీ? — అది మాటి మాటికీ కండీషన్స్ కండీషన్స్ అంటోంది. ఏమిటండి ఆ బోడి కండీషన్స్?

ప.ము: అవమానం. అవమానం. భరించలేని అవమానం. మీ ఇంటికి పిలిపించి ఇంత అవమానం చేస్తారా? నే నంటే మీ రేమనుకున్నారు? నేను తలుచుకుంటే మీకు మరో పని మనిషి దొరక్కుండా చేస్తాను. మీ నీళ్ళపంపులో నీళ్ళు రాకుండా చేస్తాను. సాటి మనిషిని నువ్వు నువ్వు — అంటూ ఏకవచనంతో పిలుస్తారా? ఎంత అవమానం! ఎంత అవమానం?

( అంటూ వెళ్ళిపోబోతుంది.)

రావు : ( అర్థమయినట్టుగా ) ఆగండి ... ఆగండి. పొరబాటై పోయింది. మీ కండీషన్స్ మరచిపోయాను. ఒప్పుకుంటున్నానుగా — పొరబాటైపోయింది. ఇక మిమ్మల్ని ఇలా అవమానించనే అవమానించం. కావాలంటే ఎక్స్‌ప్లనేషన్ రాసిస్తాను. చెప్పండి. రాసివ్వమంటారా?

ప.ము: మొదటి తప్పును మన్నించడం గూడా మా కున్న కండిషన్లలో ఒకటి. కాబట్టి ఈ తప్పును మన్నించేస్తున్నాను. ఇంతకూ మీరు మీ శ్రీమతికి మా కండీషన్స్ చెప్పారా లేదా?

పద్మ : ఏమిటండీ ... అయ్యో రామచంద్రా! ఏమిటండీ ఈ కండీషన్ల గోల ... ఇంతకూ ...

రావు : ( విసుగ్గా ) ఆగు పద్మా ఆగు ముందు నేను చెప్పేది విను. నిన్న వాళ్ళ ఆఫీసులో అప్లికేషను రాసిచ్చొచ్చానని చెప్పాను గదా! అందులో మీ నిబంధన లన్నింటికీ బద్ధుడనై ఉంటానని గూడా వ్రాసిచ్చాను. అన్నట్టు ఆ నిబంధనలన్నీ పెద్ద చార్టులో రాసి వాళ్ళ హెడ్డాఫీసులో వ్రేళ్ళాడగట్టారు. అవేమిటంటే ...

ప.ము: వరసక్రమంలో రావుగారు చెప్పలేరేమో? నేను చెబుతాను. వినండి శ్రీమతి రావుగారూ!

నెంబర్‌వన్: పని మనిషి మీ ఇంటి బంకమట్టి గాదు. పనిమనిషితో అగౌరవంగా మాట్లాడ గూడదు. మర్యాద ఇచ్చి పుచ్చుకోవడం నేర్చుకోవాలి.

నెంబర్ టూ: హీనమయిన పనులు చెప్పకూడదు.

నెంబర్ త్రీ: కష్టపడిన వాళ్ళే అనుభవించాలి అన్న సూక్తిని బట్టి ఇంట్లో తయారయిన పిండివంటల్లో పనిమనిషికి తగిన భాగం ఉండాలి.

నెంబర్ ఫోర్: పనిమనిషి అలిసిపోయినప్పుడు కాఫీ, టీల వంటి ఉత్తేజకరమైన పదార్థాలు అందించాలి.

నెంబర్ ఫైవ్: ముందే చెప్పిన టైమ్ కంటే ఎక్కువగా పనులు చేయించుకోవడం కుదరదు. ఆ టైమ్‌లోనే అన్ని పనులూ జరిగేలా చూసుకోవలసిన బాధ్యత మీదే ...

నెంబర్ సిక్స్ : ... ...

పద్మ : ఆగుతల్లీ! ఏమన్నావు? ఎక్కువసేపు పనులు చేయడం కుదరదా? మరయితే నువ్వు ఎనిమిదిన్నర దాటిన అయిదు నిమిషాలదాకా ఇంటిలోకి అడుగు పెట్టనే లేదే ... మరి తమరి పంక్చువాలిటీ ఏమయినట్టు?

ప.ము: ( తన చేతి గడియారంలోకి చూసుకొని) మిసెస్ రావ్, మీరు పొరబడుతున్నారు. నేను కరెక్టు సమయానికే వచ్చాను. బహుశా మీ గడియారం అయిదు నిమిషాలు ఫాస్టేమో!

రావు : అవును పద్మా! ఎందుకైనా మంచిది, గోడ గడియారం అయిదు నిమిషాలు ఫాస్టుగా పెట్టండి — అని నువ్వేగా చెప్పావు?

పద్మ : ( రావు వైపు ఒక సారి ఉరిమి చూసి) ఇప్పుడు టైము తొమ్మిదవుతోంది. ఇంతసే పూ వేస్టు చేసిన సమయమంతా ...

ప.ము: చెప్పానుగదా! అలాట్ చేసిన టైమ్‌లోనే అన్ని పనులూ జరిగేలా చూసుకోవలసిన బాధ్యత మీదే!

పద్మ : బాగుంది ... చాలా బాగుంది ... మహాతల్లీ నీ సంగతి చాలా చాలా బాగుంది.

ప.ము: అదిగదిగో ... మీరు మళ్ళీ నన్ను అవమానిస్తున్నారు. మర్యాదగా మాట్లాడటం నేర్చుకుంటారా? లేక నన్ను వెళ్ళిపొమ్మంటారా?

రావు : చూడు పద్మా! నీ కెన్నిసార్లు చెప్పాలి— నీతో వచ్చిన గొడవే ఇది. ఎదుటి మనిషిని గౌరవించడం ఎప్పుడు నేర్చుకుంటావో. ఏమిటో — ( పనిమనిషి వైపుకు తిరిగి) చూడండి — మా ఆవిడకు కాస్త కోపం పాలెక్కువ ... కోపం వస్తే నన్ను గూడా

డా॥ పి. వి. కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్ (వైద్య విద్వాన్ — వైద్యాచార్య), వివాహము చాలించా చేయ నవసరము లేదు. దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, సుఖ వ్యాధులకు 'ఆయుర్వేద' చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు.

రావు హెల్త్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్: 700

నెలకు రు. 1000/- లు సంపాదించుకోండి

ఎలెక్ట్రిక్ గైడ్ 10/—, ఫోటోగ్రఫీ 5/—, ట్రాన్సిస్టర్ రేడియో గైడ్ 5/—, వివాహ జీవితం 100 చిత్రాలతో 6/—, మెడికల్ సెక్స్ గైడ్ 88 చిత్రాలతో 8/—, టైలరింగ్ అండ్ కట్టింగ్ 6/—, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ 8/—, 350 ఎంబ్రాయిడరీ డిజైన్లు 8/—, సబ్బు తయారు చేయుటం 5/—, హిందీ స్వబోధిని 5/—, పోస్టేజి ఒక్కొక్కటికి 1—50.

ILFA BOOK DEPOT
25, Aligarh, (U.P.).

ఉచితము! ఉచితము

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పనిచేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY
(AW)
P.O. Katri Sarai (GAYA)

స్థాపితం : 1964 ఫోన్ : 21571

రేడియో ట్రాన్సిస్టర్ రిపేరింగ్ !

తెలుగు, తమిళం, కన్నడ భాషలలో తపాలా ద్వారా తక్కువ రుసుములో 3 నెలల శిక్షణ! ఇంటియందుండే మీ రాబడికి చేతి వృత్తిని నేర్చుకోండి. వృత్తికి సంబంధించిన జ్ఞానం ఎల్లప్పుడును మీకు మంచి భద్రత ఆగును. వివరములకు 25 పైసల తపాలబిళ్ళ పంపండి.

MARCONI RADIO SCHOOL
(Govt. Regd)
TIRUPUR-638602

నువ్వు నువ్వు — అంటూ నోటికి వచ్చినట్టుగా మాట్లాడేస్తుంది. కాబట్టి ...

వ.ము: కాబట్టి నన్ను గూడా మీలా కుక్కిన పేనులా పడి ఉండమంటారా? అంతేనా?

రావు: అమ్మమ్మ! అంతమాట అన్నానటండీ ... ఏదో అలవాటయ్యేటంతవరకూ సర్దుకుపొమ్మన్నానంతే!

పద్మ: ఇక ఈ లోకాభిరామాయణం చాలించండి.

( పనిమనిషి వైపు తిరిగి వెటకారంగా ...)


అమ్మా! పనిమనిషిగారూ! మీరు దయ చేస్తారనుకొని వేచిచూస్తూ కూర్చున్నందువల్ల ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయి ఉన్నాయి. మీరు వాటి సంగతి చూడగలరా?

వ.ము: అదీ ... అలా ఉండాలి ... ఏం చెయ్యమంటారో బుద్ధిమంతురాలిలా చెప్పండి. క్షణంలో చేసేస్తాను.

పద్మ: క్షణంలో చేయవలసిన అవసరం లేదు. నిదానంగా చేస్తే చాలు! అవునూ, మీరు చూడ్డానికి నా కంటే నాజూకుగా కనిపిస్తున్నారు ... ఇక పనులు ...

వ.ము: మీ కా సందేహం అవసరం లేదు. పదండి


# సూపర్ రిన్ తో తళతళలాడే తెలుపు మరే యితర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కన్నా తెలుపు







ప్రతిసారీ క్రమం తప్పకుండా వాడండి. మీ బట్టలు సూపర్ రిన్ తో మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే యితర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కన్నా తెల్లగా ఉతుకుతుంది. ఎందుకంటే, సూపర్ రిన్ తెలుపుచేయగల ఉత్తమమైన 'ఫార్ములా'తో తయారైంది గనక.

## మరే యితర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కన్నా మరింత తెలుపు చేసే శక్తి

(హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RIN. 28-203 TL)

వెడదాం—లోపలికి ...

( ఇద్దరూ లోపలికి వెళ్ళబోతారు. )

రావు : ఆగండి. ఒక చిన్న మాట! మిమ్మల్ని ఇలా మాటిమాటికీ 'ఏమండీ' అంటూ పిలవడం ఇబ్బందికరంగా ఉంది. మీకేమీ అభ్యంతరం లేకపోతే మీ పేరు చెబుతారా?

మ.కు: ( చిన్న చిరునవ్వుతో ) తప్పకుండా చెబుతాను. నాపేరు ఎ. ఎమ్. టి. మంగకుమారి.

రావు : ఎ. ఎమ్. టి. నా? క్రొత్త పేరులాగా ఉందే!

మ.కు: అసలు మా అమ్మా నాన్నా పెట్టిన పేరు అలిమేలు మంగతాయారు. ఇంటిపేరు ఆడంబరం. స్కూల్లో టీచరు అంత పేరు రాయలేక ఇంటిపేరు తీసేసి ఎ. ఎ. మంగతాయారు అని రాసుకున్నాడు. ఐదో తరగతిలో పేరు బాగా లేదని ఎ. ఎ. ఎమ్. తాయారు అని మార్చుకున్నాను. సి. ఎస్. ఎ. లో జాయినైనప్పుడు పేరు మాడ్రన్‌గా లేదని ముద్దుగా ఎ. ఎం. టి. మంగకుమారిని అని మార్చుకున్నాను.

రావు : అలాగా— చాలా బావుందండీ... అన్నట్టు...

పద్మ : అన్నటూ లేదు, గిన్నటూ లేదు. మీరిలా సందేహాలు అడుగుతూంటే, ఈ మంగకుమారి గారు చరిత్ర పుటలు తిప్పుతూ ఉంటే ఇక పని అయినట్లే!

రావు : అవునవును — మంగకుమారి గారూ లోపలికి దయచేయండి.

మంగ : అలాగే నండీ — అలాగే ...

( రావు హాలులో సోఫాలో కూర్చుని పేపరు అందుకుంటాడు గబగబా పేపరు తిప్పేసి, టీపాయ్ మీదికి విసిరేసి రేడియో ఆన్ చేసి, తరవాత ఆపేసి, ఏ పని మీదా మనసు లగ్నం చేయలేక పచార్లు ప్రారంభిస్తాడు. ఇంతలో పద్మ ప్రవేశిస్తుంది. వచ్చి సోఫాలో కూర్చుని, పేపరుతో విసురుకుంటూ ప్రారంభిస్తుంది )

పద్మ: అబ్బ! రెండు కాళ్ళూ ఒక చోట పెట్టి ఇలా హాయిగా కూర్చుని ఎన్ని రోజులయింది? నా కష్టాలను చూసి భగవంతుడికి ఇన్నాళ్ళకు దయ కలిగినట్టుంది.

రావు: (పచార్లు ఆపేసి వచ్చి సోఫాలో కూర్చుంటూ) వచ్చావా పద్మా! అవునూ, మంగకుమారి గారికేం పని పురమాయించావు?

పద్మ: నీళ్ళు తెచ్చి పోయమన్నాను పోస్తూంది ( అంతలో నాలిక్కొరుక్కుని విన్నదేమోనని లోపలికి తొంగి చూసి ) పోస్తున్నారు ( అంటుంది సాగదీస్తూ )

రావ్: అదిగాదు పద్మా నీళ్ళు వీధి కొళాయి నుంచే గదా తెచ్చి పోయాలి

పద్మ: అవును.

రావ్: మరి హాలులోకి రాకుండా మంగకుమారిగారు నీళ్ళెలా తెచ్చి పోస్తున్నారు?

పద్మ: మీ కథ నాకు తెలుసులెండి హాల్లో మీరున్నారు కాబట్టి పెరటి గుమ్మంలో నుంచి వెళ్ళి తెచ్చి పోయమన్నాను.

( రావు ముఖం ముడుచుకుంటాడు ఒక నిమిషం ఆలోచించి . . తరవాత. . . )

రావ్: నువ్వు నన్నిలా అనుమానించడం ఏం బాగాలేదు పద్మా. నీ ప్రవర్తన నాకే నామోషీగా ఉంది. ( చెప్పులు తొడుక్కుని ) మా మూర్తిగారింటికి వెడుతున్నాను. పనిమనిషి గారు పదిన్నరకు కిదూ వెడతారు. కరెక్టుగా పదిన్నరకు ఇంటికొస్తాను.

పద్మ. ఏం ఫరవాలేదు. . . పన్నెండింటికి రండి చాలు.

( రావు విసురుగా వెళ్ళిపోతాడు )

మంగ: ( తడిసిన ఒంటితో రాకెట్టులా దూసుకొచ్చి ) అయిపోయిందండీ, అయిపోయింది నీళ్ళు పోశేశాను.

పద్మ: ( స్థాణువులా లేచి నిలుచుకుని ) ఏమిటీ— అప్పుడే పోసేశావా? ( నాలిక్కొరుక్కుని ) పోసేశారూ? తొట్టి నిండుకూ పోసేశారా లేక. . .

మంగ: నిండుకూ అంచులు పొర్లేటంత వరకూ పోశాను.

పద్మ: నిజంగా ( ఆవిడ వైపు పరీక్షించి చూస్తూ ) మీలో నిజంగా మానవాతీతమైన శక్తేదో ఉండాలి. లేకుంటే పదిహేను నిమిషాల్లో తొట్టి కడిగి, నీళ్ళు పోసి. . .

మంగ: నీళ్ళు మాత్రమే పోశాను.

పద్మ: ( కంగారుగా ) తొట్టి కడగలేదూ?

మంగ: మీరు చెప్పింది నీళ్ళు పోయమనే కానీ, తొట్టి కడగమని కాదుగా?

పద్మ: ( చతికిల బడిపోయి తల చేత్తో పట్టుకుని ) ఆ తొట్టి వాడి ఎన్ని యుగాలయిందో ఏమో. మే మింటికి వచ్చినప్పటినుంచీ ఆ తొట్టి అలాగే మట్టి గొట్టుకునే ఉంది. . . అయ్యో భగవంతుడా! నే నెప్పుడూ దాన్ని కడిగిన పాపాన పోలేదు. ఇక ఆ తొట్టెడు నీళ్ళు వృథాయే గదా! ఆ నీళ్ళు గిన్నెలు కడగడానికైనా పనికిరావేమోనే! అమ్మా, మంగకుమారిగారూ! తొట్టి కడిగి నీళ్ళు పోయమని అన్నీ వివరంగా చెప్పాలా తల్లీ. . . అన్నట్టు ఆ విషయం మా కండిషన్లలో లేదు గదా. . .

మంగ: ఎందుకు లేదూ, ఉందండీ. . .

పద్మ: మరయితే ముందుగా ఎందుకు చెప్పలేదు?

మంగ: ఇది మరీ బాగుందండీ. . . అలా చెప్పాలన్న కండీషను మాకు లేదు. మీరే వచ్చి మా ఆఫీసులో చదువుకోవాలి అయినా పోనీ పాపమని ముందే చెప్పబోయాను మీరే మధ్యలో బ్రేక్ వేస్తవుతూ, దని పన్నారు

పద్మ: ( నిరుత్సాహంగా పైకి లేచి ) అయితే పొరబాటు నాదేనంటారు. . .ఏం చేద్దాం? అలాగే కానివ్వండి. నా బాధ నా కెలాగూ తప్పదు. గిన్నె లయినా కడిగి పెడతారా?

మంగ: తప్పకుండా. మీరు చెప్పడమే ఆలస్యం.

పద్మ: అయితేరండిలోపలకు. అంట్లు బాత్‌రూమ్‌లో పడేశాను. చూపెడతాను రండి.

దైవిపిల్స్
REGD.
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు
స్వస్థతలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs: SEENU & CO., MADRAS-21

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఏరంపు రంగును మా ప్రఖ్యాత మందు అంతటి రోజులలో మార్చును. త్వరలోనే సర్వమైన మామూలు రంగు నొందును. ప్రచారము నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.
BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (Gaya)



లిచెన్సా
వాడండి

( ఇద్దరూ లోపలికి వెడతారు. . . మరో నిమిషానికి పద్మ బయటకు వస్తుంది. నేరుగా వచ్చి సోఫాలో కూర్చుని పేపరు అందుకుంటుంది. ఇంతలో గోడ పైన దేవుడి బొమ్మ కనిపించ గానే పైకి లేచి 'స్వామీ లేకలేక పనిమనిషి నంయితే అనుగ్రహించావు. ఆ పనిమనిషి పది పనులు చేసి నాకు సహాయ పడేటట్టు కూడా చూడు.' అంటూ మొక్కు కుంటుంది. తిరిగొచ్చి సోఫాలో కూర్చుంటూ ఉండగా మంగమ్మారి దూసుకొస్తుంది.)

పద్మ: ( అడుగుల చప్పుడు విని తల పైకెత్తి చూసి, లేచి నిలబడి కళ్ళు తేలేసినట్టుగా ) ఏమిటీ—గిన్నెలు కడిగేశావా?

మంగ: హో. . .ఎంత సేపు. . . కావాలంటే వెళ్ళి చూడండి.

పద్మ: అంటు గిన్నెలన్నీ అప్పుడే తోమి పెట్టేశారా? నే న్నమ్మలేను. . .

మంగ: మీ రన్నట్లు తోమి పెట్టడం సంగతేమో కానీ, కడగడం మాత్రం చేసేశాను.

పద్మ: అంటే గిన్నె లన్నీ తోమకుండా నీళ్ళల్లో ముంచి పైన పెట్టి రాలేదు గదా కొంపదీసి...

మంగ: అబ్బబ్బే, ముంచి పైన పెడతారుటండీ ఎవరైనా. . . తొట్టెడు నీళ్ళు పాడు గావూ! చెంబుతో ముంచి గిన్నెలపై పోసి కడిగాను.

పద్మ: ( ఏడుపు గొంతుకతో ) అంటే తోమ లేదా?

మంగ: లేదు. చెప్పాను కదా—కడిగాను, అంతే.

పద్మ: ( బొంగురు గొంతుకతో ) గిన్నెల కంటు కున్న మసి, అడుగున మిగిలిన చెత్తా, చెదారం అంతా. . . వాటి సంగతి. . .

మంగ: వాటి సంగతితో నా కేం అవసరం?

పద్మ: ( కోపంతో వూగిపోతూ ) అసలు నీ సంగ తేమిటో నా కర్థం కావడం లేదు.

మంగ: మర్యాద. . . మర్యాద. . .

పద్మ : మధ్యలో ఈ మర్యాదొకటి ఏడిచింది. . . మర్యాదగానే తిట్టాలి కాబోలు. అసలు మీ సంగ తేమిటో నా కర్థం కావడం లేదు. పనులన్నీ ఇలా అరాకొరగా చేస్తే ఏమని -ర్థం? నీళ్ళు పొయ్యమని చెబితే చాలదూ? తొట్టి కడగమని చెప్పలేదని నీళ్ళన్నీ తెచ్చి అందులో కుమ్మరిస్తే సరిపోతుందా ? గిన్నెల్ని కడగమంటే తోమమన లేదని నీళ్ళలో దేవిపెడితే సరిపోతుందను కున్నావా? అసలు నీ. . . మీ సంగతేమిటో నా కర్థం కావడం లేదు.

మంగ: చూడండి మిసెస్ రావుగారూ. . . ( ఆలో చించినటు గా ) ఇంతకూ మీ పేరేమిటి?

పద్మ: ఏంపోదానితో ఇప్పుడేం అవసర మొచ్చిపడింది??

మంగ: మరేం లేదు. అన్ని రంగాల్లోనూ ఆడవాళ్ళు ఎదిగిపోయి పైకి పోతున్న ఈ కాలంలో మాటిమాటికీ 'మిసెస్ రావుగారూ'అంటూ భర్త పేరుతో పిలవడం నా మట్టుకు నాకు ఇష్టం లేదు అందుకని మీ పేరు చెబితే?

పద్మ: బొడ్డు కోసి పేరు పెట్టినట్టు, పూర్తి పేరుతో పిలుస్తానంటావ్ అలాగే తల్లీ అలాగే. నా పేరు పద్మావతీదేవి.

మంగ: అంత పెద్ద పేరెందుకు లెండి. పద్మ అని చెప్పండి చాలు. ( పెద్ద ఐడియా వచ్చి నట్టుగా) అవునూ, మన ఇద్దరి పేర్లెంత బాగా కుదిరాయో చూశారా? పద్మావతి మంగ. . . ఎంత దగ్గరి సంబంధ ముందో చూశారూ? పద్మావతీ, మంగా ఇద్దరూ సాక్షాత్తూ ఆ వెంకటేశ్వరుడి పెళ్ళాలు కదుటండీ. . .

పద్మ: అయితే ఏమంటారు? కొంప దీసి మా వారినే పెళ్ళాడుతానంటారా?

మంగ: ( నవ్వు ) మీరు బాగా జోక్ చేస్తారే

పద్మ: మీ రిక్కడి కొచ్చింది నా జోక్ విని సర్టి ఫికెట్టివ్వడానికిగాదు. . . సక్రమంగా పని చేయడానికి

మంగ: నా పనితనానికేం నేగొచ్చిందండీ?

పద్మ: ఇంకా రాలేదంటారు? అంటే పనులు చేయడం ఇలాగే నంటారు. . .

మంగ: చూడండి—మీరు చెప్పిన పని చేయకపోతే నన్నడగండి. అన్నీ చెప్పి చేయించుకోండి. చేయునంటే ఏమని అడగండి. అంతేకానీ ఇలా మాట్లాడితే మాత్రం నే నొప్పుకోను.

పద్మ: ( కాస్సేపు ఆలోచించి) సరే. బజారు పనయితే సక్రమంగా చేయగలరా?

మంగ: వో ఎస్.

పద్మ: ( దండెంపైనుండీ ఒక సంచీ తీసుకుని, డ్రాయరు తెరిచి డబ్బులు పైకి తీసు కుంటుంది. ఒక కాగితం అందుకుని లిసు వ్రాస్తుంది. ఈ పనులన్నీ చేస్తూ మంగతో చిల్లర లేదు. అందుకే పది రూపాయ లిస్తున్నాను. జాగ్రత్తగా చిల్లర తీసుకు రావాలి. ఈ పనికూడా అవక తవకగా చేస్తే నే నూరుకోను. సరేనా? ఇక్క డున్నట్టుగా) రావాలి. ( అన్నీ ఆవిడ చేతికిస్తూ ) అక్కడ ఎవరితోనైనా పోకిరీ వేషాలేస్తూ ఆలస్యం చేస్తే నే నొప్పుకోను. ఇక్క డున్నట్టుగా రావాలి—అర్థమయిందా?

మంగ: ( తల ఊపుతూ ) అలాగే — ఎంత సేపు? మీరు చూస్తూ ఉండండి ..అయిదు నిమిషాలైనా గడవక ముందే మీ ముందు ఉంటాను. . . వెళ్ళిరానా . .

పద్మ: మళ్ళీ వెళ్ళి రమ్మని చెప్పాలా?. . . వెళ్ళిరండి.

( మంగ వెలుపలికి వెడుతుంది. పద్మ తల చేత్తో పట్టుకుని కూర్చుంటుంది. రెండు మూడు క్షణాలు గడిచాక ఉస్సురంటూ పైకి లేచి హాలు సర్దుకుంటూ ఉండ సాగింది. లోపల ఎక్కడో గడియారం మ్రోగుతూంది. ఇంతలో చేతిలో కూరగాయల సంచీతో మంగకుమారి ప్రవేశిస్తుంది. అడుగుల చప్పుడు విని తిరిగి చూసిన పద్మ నిశ్చేష్టురాలై నోరు తెరుచుకుని స్థాణువులా నిలబడి చూస్తూ ఉండిపోతుంది.)






మంగ: మిసెస్ పద్మా! ఏమిటలా నిలబడి పోయారు. ఇదిగో మీరు చెప్పినవన్నీ తు. చ. తప్పకుండా తీసుకొచ్చేశాను. ఈ సారి నేను సక్రమంగా చేయలేదని బాధ పడాల్సిన అవసరం లేదు మీకు.

పద్మ: ( నమ్మలేకపోతూ ) ఇవి మీరు మార్కెట్టుకు వెళ్ళి తీసుకొచ్చిన కూరగాయలేనా?

మంగ: సందేహమా? నమ్మకం లేకపోతే వంకాయల వెంకయ్యని అడగండి.

పద్మ: ఆయనెవరు?

మంగ: మార్కెట్టులో పెద్ద కూరగాయల వ్యాపారి. నేను మామూలుగా కూరగాయ లక్కడే కొంటూ ఉంటాను. మీరుకూడా అవసర మొచ్చినప్పుడు అక్కడే కొనండి. తాజాగా వాడిపోకుండా, లేతగా అందంగా. . .

పద్మ: చాలు చాలు. అక్కడే కొంటాను. ఇంతకూ చిల్లర డబ్బులు. . .

మంగ: ముందు లెక్క చెబుతాను వినండి. ఉర్లగడ్డలు కేజీ రెండు రూపాయలు, ఉల్లిపాయలు అర కేజీ రూపాయి, కేజీ టొమాటోలు ఒకటిన్నర రూపాయలు, కొత్తిమిరి పది పైసలు. ..మొత్తం నాలుగు రూపాయలా అరవై పైసలు. ఇక నేను ఎండలో వెళ్ళాను కదండీ—దాహమేసింది. కూల్ డ్రింక్ తాగాను. రోస్‌మిల్క్ నలభై పైసలు—అంటే మొత్తం ఎంతయింది అయిదు రూపాయలు. . . ఇంకేదో మరిచి పోయానే. రిక్షా చార్జీలు...పోను రూపాయి రాను రూపాయి... అంటే అయిదు ఒక రెండు మొత్తం ఏడు రూపాయలు. . . పదిలో మిగిలింది మూడు రూపాయలు. . . ఇదిగోండి మూడు రూపాయలు. . .

పద్మ: ( నిలువు గ్రుడ్లేసుకుని ) ఏమిటీ? రిక్షాలో వెళ్ళి వచ్చావా? పైగా కూల్ డ్రింకు తాగావా? దీనికూడా నా డబ్బులే వాడు కున్నావా?

మంగ: మరి? నా డబ్బులు వాడుకోమంటారా? బాగుంది. బాగుంది.

పద్మ: నీకేం చెప్పాను?. . . మార్కెట్టుకు వెళ్ళి కూరగాయలు తీసుకు రమ్మన్నాను. అంతేకానీ రిక్షాలో వెళ్ళి రమ్మన్నానా?

మంగ: ఇది మరీ బాగుందండీ. ఇక్కడున్నట్టుగా వెళ్ళి రమ్మని మీరే కదండీ చెప్పారు. . .

పద్మ: ఇక్కడున్నట్టుగా రమ్మంటే రిక్షాలో వెళ్ళి రమ్మనా అర్థం. డబ్బు లెవరిస్తారను కున్నావు... నీ బాబిస్తాడనుకున్నావా?

మంగ: మర్యాద. . . మర్యాద...

పద్మ: ఇచ్చిన మర్యాద చాలు. ఇక నీ కొక నమస్కారం తల్లీ. ఇక తమరు దయ చేయండి.

మంగ: అదేమిటండీ. . . అంటే. . .

పద్మ: అంటే అర్థం కాలేదా? ఇక నీ అవసరం తీరిపోయింది. . . ముందు బయటికి నడు . . .

మంగ: ఇంత మాత్రానికే పని మానేయమనా మీ ఉద్దేశం?

పద్మ: ఇంత మాత్రానికే అంటే ఇంకా ఏమేం చేద్దా మనుకున్నావే మంగమ్మా. చాలమ్మా చాలు.

మంగ: అదేమిటండీ?

పద్మ: అదీ లేదు, ఇదీ లేదు. . . నా తల బట్ట కట్టి పోతుంది... అయోమయంగా ఉంది నీ ప్రవర్తన. . . నే నేమీ చెప్పలేను. . . ముందు బయటికి నడుస్తావా లేదా?

మంగ: నిన్న రావుగారు ఒక నెల అడ్వాన్సు కట్టి వచ్చారు. నెల మధ్యలో అగిపోకూడదన మా కండీషను. . .

పద్మ. నీ కండీషన్ల కొక నమస్కారం. . . నిన్న కట్టిన డబ్బు గంగలో పోశామనుకుంటాను. అణా కోతి అర్ధరూపాయి బెల్లం తిన్నదట! అలా ఉంది నీ కథ. . . ముందు బయటికి వెడతావా? ఇంక ఎందుకూ వంగనాచిలా నిలబడతావ్. . . వెళ్ళు వెళ్ళు.

మంగ: వెళతాను కానీ మీరు ముందు మర్యాదగ మాట్లాడండి. . .

పద్మ: వెళ్ళమనడంకూడా మర్యాదగానే చెప్పాలా? అలాగే అమ్మా. మంగకుమారిగారూ! తమరింక నిష్క్రమిస్తారా?

మంగ ( విసురుగా ) అలాగే—వెడతాను. చూడండి. ఇదిగో, చెబుతున్నాను. నేను వెళ్ళానంటే మీకు మరో పని మనిషి దొరకదు జాగ్రత్త.

పద్మ. అవసరం లేదు. . . అవసర లేదు. . .

( మంగకుమారి వెళ్ళిపోతుంది. కొంతసేప టికి రావు వస్తాడు. సోఫాలో కూర్చుని తల చేత్తో పట్టుకుని ఉన్న పద్మ కనబడుతుంది)

రావు: పని తా మంగకుమారిగారే చేస్తున్నట్టున్నారు, హాయిగా కూర్చున్నావు. . . అవునూ పద్మా, ఎలా ఉంది మన పని మనిషి?

పద్మ: ( ఉరిమి చూస్తుంది )

రావ్: అలాగేమిటలా చూస్తావు? అవునూ, మంగ కుమారి గారేం చేస్తున్నారు?

పద్మ: ( వెటకారంగా ) బయటికి వెళ్ళారు.

రావ్: అలాగా... తిరిగి ఎప్పుడొస్తున్నారు?

పద్మ: ఇక రారు.

రావ్: ( నిర్ఘాంతపడిపోయి ) ఎందుకు రారు? కొంపదీసి మువ్వు పంపేయలేదు గదా.

పద్మ: అవును. పంపేశాను. ఇక మీదట ఈ ఇంటి గుమ్మ మెక్కితే కాళ్ళు విరిచి పొయ్యిలో పెడతానన్నాను.

రావ్: అదేమిటి పద్మా. పని బాగా చేయలేదా?

పద్మ: ఎందుకు చెయ్యలేదూ? ఇదిగో—నే నింకా ఆ షాక్ నుంచి తేరుకోనే లేదు. ఇది ఆమెగారి చలువ గదూ?

రావ్: ఏం జరిగింది పద్మా. చెప్పు?

పద్మ: చెప్పమంటారా? ఏమ్ని చెప్పమంటారా? వద్దు . . . నన్నడక్కండి. . . ఒట్టు. . . నేను చెప్పలేను. . .

రావ్: మరిక పనిమనిషి. . .

పద్మ: ఇక కాదు. . . వద్దు. . . మన కిక పనిమనిషే వద్దు. . .

*